ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

కెన్యాలో ఘోర ప్రమాదం

డ్యామ్ కూలి 40 మంది మృతి

2లో..

సంపుటి: 2 | సంచిక: 20 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 30 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

అమిత్ షా ఫేక్ వీడియో దుమారం

సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసుల నోటీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నికలు ప్రచారం తారాస్థాయికి చేరుకుంది.. ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీలన్నీ ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి.. ఇప్పటికే.. రెండు విడతల పోలింగ్ ముగియగా.. మరో ఐదు విడతల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది.. ఈ సమయంలో రిజర్వేషన్ల విషయంలో అటు బీజేపీ.. ఇటు కాంగ్రెస్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. జాతీయ స్థాయిలో రిజర్వేషన్ల అంశంపై రాజకీయ రచ్చ నడుస్తుంటే, ఫేక్ వీడియోలు అంతకంటే జోరుగా సర్క్యులేట్ అవుతున్నాయి. మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లన్నీ తొలగిస్తామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నట్లుగా ఒక వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం కలకలం రేపింది.. తెలంగాణలోని సిద్దిపేటలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ రంగంలోకి దిగింది. ఈ ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా.. బీజేపీ ఫిర్యాదుతో ఢిల్లీ పోలీసులు విచారణను వేగవంతంచేశారు. తెలంగాణ కాంగ్రెస్ విభాగం వీడియోను వైరల్ చేసిందన్న ఆరోపణలతో ..మిగతా 2లో

ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

2

ఈడీ, సీబీఐ, ఐటి సంస్థలతో దాడులు

ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్ స్పందన

బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో వరికోతలు..

కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ చూసినా వరికోతలు ఉండేవని.. ఇవాళ తెలంగాణలో ఎక్కడ చూసినా కరెంటు కోతలేనని.. ఇది జరుగుతున్న చరిత్ర అంటూ కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత మండిపడ్డారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. 'ఎక్కడికి పోయింది కరెంటు. తొమ్మిది సంవత్సరాలు రెప్పపాటు పోకుండా అందిన కరెంటు ఎక్కడికి పోయింది? కరెంటు కోతలు ఉన్నయా? నేను మహబూబ్‌నగర్‌లో మాజీ శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో రెండుసార్లు కరెంటుపోయింది అని చెప్పిన. నన్ను ఇబ్బందిపెట్టాలని తీసేసారా? ..మిగతా 2లో

విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు

జైపూర్, నాగ్‌పూర్, గోవాలో భద్రత కట్టుదిట్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): జైపూర్, నాగ్‌పూర్, గోవాలలోని విమానాశ్రయాలకు సోమవారం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. దీంతో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని, క్షుణ్ణంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని అధికారులు కోరారు. ఇది బూటకపు ఈమెయిల్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈమెయిల్ పంపిన వారిని కనుగొనే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. చాలా విమానాశ్రయాలకు ఇలాంటి ఈమెయిల్‌లు వచ్చిన రెండు రోజుల తర్వాత ఇది బూటకమని తేలింది. గోవాలోని దబోలిమ్ విమానాశ్రయానికి వారి అధికారిక ఈమెయిల్‌కి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో బాంబ్ స్క్వాడ్ సోదాలు నిర్వహించారు. ఆ తరువాత విమానాశ్రయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. "మేము ఇప్పుడు అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. విమానాశ్రయంలో ..మిగతా 2లో

ప్రజాసేవకే దేవుడు

నన్ను పంపాడు

నిరంతర ప్రజాసేవే లక్ష్యం

ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోడీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోడీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం ..మిగతా 2లో

ఆరో విడత సార్వత్రిక ఎన్నికలకు

నోటిఫికేషన్ విడుదల

57 లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): ఆరో విడత సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరోవిడత లోక్ సభ ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది. ఈ విడతలో బిహార్, హర్యానా, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 6 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు మే 6వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. మే 7న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు మే 9తో ముగుస్తుంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకూ 7 దశల్లో జరిగే ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడుతాయి. ఇప్పటికి 2 దశల్లో లోక్ సభ, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరగగా.. 62 శాతంకు పైగా ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 26న జరిగిన రెండో దశ ఎన్నికలు జరిగాయి.

అమిత్‌షాకు తప్పిన పెను ప్రమాదం

బ్యాలెన్స్ కోల్పోయిన హెలికాప్టర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): బీహార్ బెగుసరాయ్‌లో హోంమంత్రి అమిత్ షా హెలికాప్టర్ బ్యాలెన్స్ కోల్పోవడంతో సోమవారం పెను ప్రమాదం తప్పింది. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా అమిత్ షా బెగుసరాయ్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా కాశ్మీర్ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాశ్మీర్ మాది. కశ్మీర్‌తో రాజస్థాన్, బీహార్‌లకు సంబంధం ఏంటని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. కాంగ్రెస్, లాలూ యాదవ్‌లు 70 ఏళ్లుగా ఆర్టికల్ 370ని తమ అక్రమ సంతానంగా చూసుకుంటున్నారు. ప్రధాని మోదీ రెండోసారి ప్రధాని అయ్యాక ఈ ఆర్టికల్‌ను రద్దు చేశారు" అని అన్నారు.



మండిపోతున్న ఎండలు

ఓ వైపు ఉక్కపోత.. తీవ్ర వడగాలులు

వడదెబ్బకు ఇద్దరు మృతి

అవసరమైతే తప్పా బయటకు రావద్దని హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): ఎండలు మండిపోతున్నాయి. ఓ వైపు ఉక్కపోత, మరోవైపు తీవ్ర వడగాలులు ప్రజలకు ఊపిరాడకుండా చేస్తున్నాయి. ఎర్రటి ఎండలో బయటికెళ్తే.. దాదాపు మృత్యువును దగ్గరగా చూసినంత పనవుతుంది. కళ్లు బైర్లు కమ్మి.. దిమ్మ తిరిగిపోతుంది. తాజాగా తెలంగాణలో వడదెబ్బకు ఇద్దరు మృతి చెందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో ఇద్దరు మరణించారు. కొమురం భీం జిల్లాలో ఒకరు, మంచిర్యాల జిల్లాలో మరొకరు మృత్యువాత పడ్డారు. కొమురం భీం జిల్లా, కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారమ్ 2 లో గుర్తుతెలియని వృద్ధుడు వడదెబ్బకు ..మిగతా 2లో



మే 8న వేములవాడకు ప్రధాని?

హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే నెల 8న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించే అవకాశముంది. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం పంపింది. పార్టీ వర్గాల సమాచారం మేరకు ఆరోజు ఉదయం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వేములవాడలో పర్యటిస్తారు. ప్రధాని రాక సమాచారాన్ని అందుకున్న జిల్లా నాయకత్వం సభాస్థలి, ఏర్పాట్లపై దృష్టి సారించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారి వేములవాడ రానున్న నేపథ్యంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ఎములాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేలా పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం 10 గంటలకు రాజన్న దర్శనాంతరం ఎములాడలో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు హాజరై మోడీ ప్రసంగించేలా షెడ్యూల్ ను ఖరారు చేయనున్నారు. ప్రధాని పర్యటన పూర్తి షెడ్యూల్ రెండు, మూడు రోజుల్లో అధికారికంగా వెల్లడయ్యే ..మిగతా 2లో

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్

ఓటర్లను కలుసుకొని హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న పిసిసి ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్

బస్తీలలో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాస్ గౌడ్

ఎటు వైపు ఉంటారో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి..
గ్యారంటీలను అమలు చేస్తాం..
లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్పలో ఇంటింటికి ప్రచారం..

రాజేంద్రనగర్,ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) కులం,మతం పేరిట కాదు,కాంగ్రెస్ అభివృద్ధి,సంక్షేమ ప్రజాపాలన చూసి ఓట్లు వేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు అందుకుంది.చేవెళ్ల గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసే దిశగా కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సానం శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.సోమవారం లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప,ఆర్కో కాలనీ, గణేష్ నగర్ తదితర బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గారంటీ పథకాలను వివరిస్తూ రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 20 ఏళ్లు అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిచేలా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నిం టిని తప్పనిసరిగా అమలు చేస్తుందన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలంతా 15 రోజులు కష్టపడాలని సూచించారు. కష్టపడ్డ వారందరికీ గుర్తింపు ఉంటుందన్నారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా ఎంపీ స్థానాలు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు.పదేళ్లలో కేంద్రంలో,రాష్ట్రంలో ఆ పార్టీలు అధికారంలో ఉండి చేసిందేమీ లేదన్నారు.కేంద్రంలో మరోసారి భాజపా వస్తే సామాన్య,మధ్య తరగతి ప్రజలకు, రైతులకు తీరని నష్టం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో బొల్లా వెంకటేష్, మదన్ మోహన్ గుప్తా,నాగని ప్రకాష్,గడ్డం శంకర్, మహేష్ గౌడ్,అనిల్ కుమార్,నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

కెన్యాలో ఘోర ప్రమాదం..

డ్యామ్ కూలి 42 మంది మృతి

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

రిఫ్ట్‌వ్యాలీ, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): కెన్యాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ డ్యామ్ కూలడంతో సుమారు 42 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఆఫ్రికా దేశమైన కెన్యాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వీటి కారణంగా అక్కడ ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన డ్యామ్ లు, నదులు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని డ్యామ్ లు నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.ఈ క్రమంలో తాజాగా పశ్చిమ కెన్యాలోని రిఫ్ట్ వ్యాలీ లోని కిజాబె డ్యామ్ నీటి ఉధృతి ఎక్కువ అవ్వడంతో కొట్టుకుపోయింది. దీంతో అందులోని నీరంతా ఒక్కసారిగా దిగువ గ్రామాల్లోని పోటెత్తింది. ఒక్కసారిగా డ్యామ్ లోని నీరు పొంగుకు రావడంతో సుమారు 42 మంది నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మరణించారు. ఈ విషయాన్ని నకురు కౌంటీ గవర్నర్ సుసాన్ కిహికా తెలిపారు. నీటి ఉధృతికి దిగువ ప్రాంతాల్లోని పలు ఇళ్లు, రోడ్లు కొట్టుకుపోయి.. చాలా ప్రాంతాలు బురదలో చిక్కుకున్నాయి. ఇటువంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అక్కడి అధికారులు వెల్లడించారు. అయితే గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారు 100 మందికిపైగా మరణించినట్లు అక్కడి మీడియా వెల్లడించింది.

మండిపోతున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి...

మరణించాడు. అలాగే మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని వినాయక్ నగర్ కు చెందిన మేడిశెట్టి మహేశ్ మరణించాడు. కాగా.. గత శుక్రవారం వేములవాడ లోని అచ్చన్నపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న బీహార్ కు చెందిన శంకర్ సదా వడదెబ్బ తగిలి చనిపోయాడు. నల్గొండ జిల్లాలో ప్రైవేట్ టీచర్ మృతి చెందింది.వడదెబ్బకు జనాలు పిట్టల్లా రాలిపోతుండటంతో.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది వాతావరణశాఖ. అనవసరంగా బయట తిరగవద్దని, నీడ పట్టున ఉండాలని సూచించింది. రైతులు కూడా ఎండ తక్కువగా ఉన్న సమయాల్లో పనులు పూర్తిచేసుకోవాలని తెలిపింది.

ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

మొదటి పేజీ తరువాయి...

కావొచ్చు.. తనను ఓ లక్ష్యంతో పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ. ఓ ఇంటర్వ్యూలో మోదీ తన దైవారాధన గురించి మాట్లాడారు. నాకు ఇద్దరు దేవుళ్లు.. ఒకరు కనిపించని సర్వశక్తిమంతుడు అయిన భగవంతుడు.. మరొకరు ప్రజలు. ఈ ప్రజలకు సేవ చేయటానికి నాకు ఇంత శక్తి ఆ దేవుడు ఇస్తే.. నిరంతరం లక్ష్యం కోసం పని చేయటానికి ఈ ప్రజలే నాకు శక్తినిస్తున్నారని అభిప్రాయపడ్డారు మోదీ. జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు మోదీ. కఠినమైన సమయాల్లో ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ఇంటర్వ్యూలో మోదీని ప్రశ్నించగా.. తాను ఏం చేసిన దైవిక స్ఫూర్తితోనే చేస్తానని ఆయన అన్నారు. మీరు ఆశ్చర్య పోయినట్లుగానే తాను కూడా అప్పుడప్పుడు ఈ పని నేను ఏలా చేయగలిగానని ఆశ్చర్యపోతానని మోదీ అన్నారు. తన వెనుక దేవుడి ఉండి కఠినమైన సమయాల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి ప్రసాదిస్తాడని ప్రధాని వివరించాడు. తాను కఠినమైన నిర్ణయాలు తీసుకోనని, సరైన నిర్ణయాలే తీసుకుంటానని ఇంటర్వ్యూలో చెప్పారు. తన దృఢ సంకల్పం దేవుడిచ్చిన గిఫ్ట్ అని అన్నారు. ఏలాంటి రాజకీయ నేపథ్యంలోని పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకుడిని కావడం ఏంటని.. నిజంగా వితంగా అనిపిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. తన తల్లి చదువుకోలేదని, రాజకీయ నేపథ్యం కూడా లేదని అలాంటి పరిస్థితుల నుంచి దేవుడు తనను ప్రజలకు సేవచేయడానికే పుట్టించాడని మోదీ వివరించాడు. 140 కోట్ల దేవుళ్లను ఆయన పూజిస్తానని ఇంటర్వ్యూలో అన్నారు. వారే నాకు ఇంత శక్తిని ప్రసాదిస్తారని ప్రధాని చెప్పుకొచ్చారు.

విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు

మొదటి పేజీ తరువాయి...

భద్రతను పెంచాము, అయితే విమాన కార్యకలాపాలు ప్రభావితం కావు" అని విమానాశ్రయ డైరెక్టర్ ధనంజయరావు తెలిపారు. రాజస్థాన్‌లోని జైపూర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు కూడా ఈ ఉదయం ఈమెయిల్ వచ్చింది. సెర్చ్ ఆపరేషన్ తర్వాత ఇప్పటివరకు అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదు. 'కేసులో ప్రమేయం ఉన్న నిందితులను గుర్తించడానికి మేము వివిధ రాష్ట్రాల్లోని మా సహచరులతో మాట్లాడుతున్నాము. నగర పోలీసు సాంకేతిక విభాగం కూడా ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తోంది" అని ఒక అధికారి తెలిపారు.

అమిత్ షా ఫేక్ వీడియో దుమారం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ సీఎం రేవంత్‌కి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మే 1న రేవంత్ విచారణకు రావాలని ఢిల్లీ పోలీసుల నోటీసుల్లో తెలిపారు. రిజర్వేషన్లు తొలగిస్తాం అన్నట్లు వీడియో వక్రీకరించారని అభియోగంపై రేవంత్ రెడ్డి తోపాటు.. పలువురు కాంగ్రెస్ నేతలకు సైతం ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు గాంధీ భవన్ కు చేరుకున్న ఢిలీ పోలీసులు అమిత్ షా ఫేక్ వీడియో కేసులో.. సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కు నోటీసులు అందించారు. అయితే, తెలంగాణ కాంగ్రెస్ విభాగం ఈ ఫేక్ వీడియోను ప్రచారం చేస్తోందని బీజేపీ విభాగం ఇన్‌ఛార్జ్ అమిత్ మాలవీయ ఆరోపించారు. ముస్లింలకు ఇచ్చిన రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్‌ను తొలగించడంపైనే అమిత్ షా మాట్లాడారనీ, కానీ రిజర్వేషన్లటినీ తొలగిస్తామని చెప్పలేదన్నారు. ఇలాంటి వీడియో సర్క్యులేట్ చేసినవారు న్యాయపరమైన పరిణామాలకు సిద్ధం కావాలన్నారు. దీనిపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ సైతం రంగంలోకి దిగింది. ఈ ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఈ ఫేక్ వీడియోను అప్‌లోడ్ చేసిన వారి కోసం ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ అండ్ స్ట్రాటజిక్ ఆపరేషన్- అధికారులు వేట మొదలుపెట్టారు.

ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రభాత ఉదయం): ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఘమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢిల్లీ పోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణలో భాగంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఢిల్లీ పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు సీఆర్పీసీ 91 ప్రకారం నోటీసులు ఇచ్చారు.

అమిత్ షా వీడియో ఎడిట్ చేసి వైరల్ చేసినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కూడా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరికి సమన్లు పంపారు. మే 1న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు.

బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో వరికోతలు..

కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు

మొదటి పేజీ తరువాయి...

వాళ్ల అసమర్థతనా పోయింది.. పోయిందని ట్విట్లర్‌లో పెట్టాను' అని తెలిపారు. 'నేను పెట్టిన పోస్టును చూసి ఈ జిల్లాలో ఉన్న ఉప ముఖ్యమంత్రి, కరెంటు మంత్రి భట్టి విక్రమార్క.. భట్టి విక్రమార్క కాదు వట్టి విక్రమార్క. ఆయన ఏం స్టేట్‌మెంట్ ఇస్తడు. కేసీఆర్ అబద్ధాలకోరు. అబద్ధం చెప్పుతున్నడని చెప్పిండు. ఇప్పుడు నా దగ్గర ఉన్నది కాగితం. నిన్న ఉస్మానియా యూనివర్సిటీలో అక్కడ చీఫ్ వార్డెన్ గారు ఓ సర్క్యూలర్ జారీ చేశారు. కరెంటు, నీటి కొరత ఉంది హాస్టల్ మూసివేస్తున్నాం.. ఇంటికిపోండని చెప్పి ఇచ్చిండు. దాన్ని నేను మళ్లీ ఇవాళ ట్విట్టర్‌లో పెట్టిన. అయ్యా భట్టి విక్రమార్క ఇది చూడండి. మీ ఘనత ఎంతో ఉందో.. ఎక్కడో మహబూబ్‌నగర్, ఖమ్మం కాదు.. ఉస్మానియా యూనివర్సిటీకే నీళ్లు ఇచ్చే దిక్కులేదని పెట్టిన. ఏం చేశారో తెలుసా? చీఫ్ వార్డెన్ ఎవరైతో ఉన్నరో ఆయనకు నిన్ను ఎందుకు సస్పెండ్ చేయవద్దు అని నోటీస్ ఇచ్చారు. మీరు సస్పెండ్ చేస్తరు కదా? కానీ కోతలు నిజమే కదా? బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఎక్కడ చూసినా వరికోతలు.. ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంటు కోతలు. ఇది జరుగుతున్న చరిత్ర' విమర్శలు గుప్పించారు. 'ఇవాళ ఉన్న ముఖ్యమంత్రి ఏం చెప్పిండు. కేసీఆర్ ఒక లక్ష మాఫీ చేసిండు. మీరు ఉరకండి రూ.2లక్షల రుణం తెచ్చుకోండి. డిసెంబర్ 9నాడు 10.30 గంటలకు మాఫీ చేస్తా అని చెప్పిండు. రుణమాఫీ అయ్యిందా? కాకపోంగ ఏమవుతున్నది. భద్రాద్రి రామయ్యపై ఒట్టు. బాసర సరస్వతిపై ఒట్టు. యాదగిరి నర్సన్నమీద ఒట్టు. ఎన్ని ఒట్లు పెట్టుకుంటవ్ ముఖ్యమంత్రి ? ఎవరు నమ్ముతరు. ఆగస్టు 15లోపలో రుణమాఫీ చేయకపోతే నువ్వు రాజీనామా చేయాలి.. నేను రాజీనామా ఇస్తున్నా అని రాజీనామా ఇచ్చిండు. కానీ, ముఖ్యమంత్రి పోలేదు. తోకముడిచిండు. అబద్ధాలు మాట్లాడి.. అడ్డగోలు హామీలు ఇచ్చి.. ప్రజలను బురిడీలు కొట్టించి గద్దెకు వచ్చిన ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. రూ.2500 ప్రతి మహిళకు ఇస్తామన్నరు. ఎవరికైనా వచ్చిందా? వచ్చే ఆశ కూడా ఉన్నదా? ఇన్ని అబద్ధాలా? ఇన్ని రకాలుగా మోసం జరుగుతుంది' అన్నారు. 'శాసనసభలో, బయట బీఆర్ఎస్ ప్రశ్నిస్తే ఏం మాట్లాడుతున్నరు. నేను జానారెడ్డిని కాదు.. నేను ఫలానా కాదు.. కేసీఆర్ నీ గుడ్లుపీకి గోళీలు ఆడుకుంటా? నిన్ను పండపెట్టి తొక్కుతా? నిన్ను చర్లపల్లి జైలులో వేస్తా? నీ పేగులు తీసి మెడలో వేసుకుంటా? ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషా? దయచేసి ఆలోచన చేయాలి. 15 సంవత్సరాలు అన్నం తిన్నమో అటుకులు బుక్కినమో ఈ తెలంగాణ చెరను విడిపించడానికి అనేక పోరాటాలు చేసి.. అనేక లాఠీ దెబ్బలు తిని.. జైలులకు పోయినం. ఇప్పటికీ నాపై రైల్వే కేసున్నది. కోర్టు రమ్మని నోటీసులు ఇస్తున్నది. తెలంగాణ సాధించిన వ్యక్తిని పట్టుకొని.. ధీమాగా ఉన్న రాష్ట్రంగా తయారు చేసిన ముఖ్యమంత్రిని పట్టుకొని నిన్ను జైలులో వేస్తా.. పండపెట్టి తొక్కుతా? ఇదా భాషా? జైలులో వేస్తా అంటే కేసీఆర్ భయపడుతడా? జైలులకు తోకమట్టకు నేను భయపడుతనా? జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా?' అని ప్రశ్నించారు.

'అబద్ధాలు, మోసం చేసే వ్యక్తులు ఎంతో కాలం ఉండలేరు. వాళ్లు వాళ్లే చెప్పుకుంటున్నరు. బీజేపోళ్లు స్టేట్‌మెంట్లు ఇస్తున్నరు. పార్లమెంట్ ఎన్నికలు అయిన తెల్లారే రేవంత్‌రెడ్డి మా బీజేపీలోకి జంప్‌కొడుతరని చెబుతున్నరు. ఎవడు ఎందులోకి జంప్‌కొడుతడో.. ఎవడు ఎందులో ఉంటడో.. ఏం జరుగుతుందో తెలియనటువంటి అనిశ్చిత పరిస్థితి. ఒక్కనాడు కూడా దాన్ని ముఖ్యమంత్రి దాన్ని ఖండిస్తలేడు. వాళ్లకు అభివృద్ధిపై దృష్టి లేదు. ప్రజల సంక్షేమం లేదు. నాగార్జున సాగర్‌లో 495 అడుగుల్లో నీరున్నా కూడా ఆ నాడు నేను పంటలకు నీళ్లు ఇప్పించినా ఖమ్మం, నల్లగొండ జిల్లాకు.

ఒక్కసారి కూడా పంటలు ఎండనివ్వలేదు. పాలేరు ఎప్పుడూ మత్తడి దుంకే పరిస్థితి ఉండేది. ఇవాళ 510 అడుగులున్నా.. నేను హెచ్చరించినా పంటలు ఎండబెట్టారే తప్పా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఉపేందర్‌రెడ్డి చెబుతున్నడు సార్ మా నేలకొండపల్లి మండలంలో పంటలు బాగా ఎండిపోయినయ్ అని చెబుతున్నడు. నాకు ఆశ్చర్యమేసింది. భక్త రామదాసుకు ఏమంది? బ్రహ్మాండంగా ప్రాజెక్టు కట్టినం కదా? అంటే.. అనేక రకాలు బాధలు సర్. పాలేరు ఎండబెట్టినరు. కరెంటు కూడా సరిగా ఇయ్యలేదు. చాలా పంటలు ఎండిపోయినయ్ అని చెబుతున్నరు. రైతుబంధు అందరికీ రాలేదా? మరి యుద్ధం చేద్దామా? పోరాడుతామా?' అని ప్రశ్నించగా.. పోరాడుదామని జనం నినదించారు.

మే 8న వేములవాడకు ప్రధాని?

అవకాశముంది. మరోవైపు ఈరోజు ఎంపీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ శక్తి కేంద్ర ఇంఛార్జీల సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రధాని మోడీ ఈనెల 8న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో వేములవాడలో బహిరంగ సభను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని, సభను దిగ్విజయవంతం చేసేలా ప్రతి ఒక్క కార్యకర్త క్రుషి చేయాలని కోరారు. అందులో భాగంగా ప్రధాని ఎన్నికల ప్రచార బహిరంగ సభాస్థలిని ఎంపిక చేసేందుకు రేపు మధ్యాహ్నం వేములవాడ వెళ్లనున్నారు. సభాస్థలి ఎంపిక అనంతరం జిల్లా, నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశమై మోడీ సభ ఏర్పాట్లపై చర్చించనున్నారు.

బీజేపీలో కొనసాగుతున్న చేరికలు

భారతీయ జనతా పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల అసెంబ్లీ నుండి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేసిన పత్తిపాక సురేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరందరికీ బండి సంజయ్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన పిస్క వెంకటేశ్, బుదారం సదానంద్, బీమని నగేశ్, కొంపల్లి మురళి, గుడ్ల సురేష్ కుమార్, శ్రీధర్, దాసరి వెంకటేశ్, ఆడెపు లక్ష్మణ్, సత్యవికాస్, బలుసాని అనిల్, తుపాకుల రమేశ్, శివపురం శ్రీనివాస్, బోగ కనకయ్య, శ్రీరాం విష్ణు, బూర పవన్, పల్లె ప్రశాంత్ తదితరులు బీజేపీలో చేరారు. అట్లాగే కరీంనగర్‌లోని లక్ష్మీ నగర్ 31వ డివిజన్ కు చెందిన మాజీ కాంగ్రెస్ నేత వి.కిశోర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బండి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు.

చేవెళ్లలో గెలిచేది కాసాని జ్ఞానేశ్వర్

కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి: డివిజన్ బి ఆర్ ఎస్ పోరెడ్డి ధర్మారెడ్డి

రాజేంద్రనగర్,ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం): కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్,పోరెడ్డి ధర్మారెడ్డితో కలిసి రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ... బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బిసి నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ఓటు వేసి గెలిపించాలని పోరెడ్డి ధర్మారెడ్డి కోరారు. కెసిఆర్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను పూర్తిగా ప్రజల వద్దకు తీసుకెళ్లి వారిలో అవగహన కల్పించాలని బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందని తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీకి ప్రజలు బుద్ధిచెపుతారని అన్నారు.చేవెళ్లే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి,కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఇద్దరూ బీఆర్ఎస్ పార్టీకి మోసం చేశారని ఆరోపించారు.కేసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఎద్దేవ చేశారు.ప్రజలు అంత గమనిస్తున్నారని తెలిపారు. బిజెపి మతాన్ని పెట్టుకునే ఓటు అడగడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు . బిజెపి కేంద్ర నుండి ఎన్ని నిధులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు.ప్రజల అందుబాటులో ఉండే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేష్,స్వామి గౌడ్,సుబ్బారావు,బిటి శ్రీనివాస్ ముసమి లాహ్మద్, సుల్తానా,సుజాత,ఉమారెడ్డి,సత్య, శ్రీనివాస్,యాదమ్మ యాదవ్, యశోద,శ్రవణ్,కిరోసిన్ రాజు,బబ్లు కమల్,మల్లాకి సాయి కిరణ్,శివ గౌడ్,బండ్ల నరేందర్,యాదమ్మ యాదవ్, ప్రీతంరాజ్,నవీన్ కుమార్,సాయి, పుంజల,మునిరా,సుజాత గౌడ్,జబీన్, మంజుల, సుమలత,దేవదాస్, నరేష్ ముదిరాజ్, కావలిగిరి,రాజేష్,కమల్,కోరాణి శ్రావణ్,అండాలు, రాజు గౌడ్,చంద్రకళ,వసంత,జనార్ధన్, ఇద్రిస్, రజియా సుల్తానా, మలాకి,ప్రమోద్,రాఘవేందర్,ఆదిత్య, యాదగిరి, ప్రసాద్,చందు,నరేష్,శివ,శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపీ బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి

అసదుద్దీన్ ఒవైసీ సమక్షంలో మజ్లీస్‌లో చేరిన

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

మజ్లీస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ సమక్షంలో ఆ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ మూర్తుజా అలీ

అసదుద్దీన్ ఒవైసీ తో మహమ్మద్ మూర్తుజా అలీ. చిత్రంలో సులేమాన్ నగర్ డివిజన్ మజ్లీస్ నాయకులు నవాజుద్దీన్

బుద్వేల్, ఏప్రిల్ 29 (ప్రభాతఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ లో బలమైన మైనారిటీ నాయకుడుగా పేరున్న మహమ్మద్ మూర్తుజా అలీ మజ్లీస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ సమక్షంలో తన అనుచరులతో కలిసి మజ్లీస్ పార్టీలో చేరారు. సోమవారం ఉదయం శాస్త్రీపురం లోని అసదుద్దీన్ ఒవైసీ నివాసంలో శాసన మండలి సభ్యులు మీర్జా రహ్మాత్ బేగ్, సులేమాన్ నగర్ డివిజన్ మజ్లీస్ నాయకులు నవాజుద్దీన్, మల్లెపల్లి కార్పొరేటర్ జాఫర్ ఖాన్, మాజీ కార్పొరేటర్ హాబీబ్ జైన్ ఆరిఫ్, వార్డు కమిటీ సభ్యులు తాహెర్ లతో కలసి ఆయన మజ్లీస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ కి పూల మాల వేసి ఆ పార్టీలో చేరారు. మూర్తుజా అలీ తో పాటు మరో 25 మంది ఆయన అనుచరులు మజ్లీస్ లో చేరారు.

మహ్మద్ మూర్తుజా అలీ మజ్లీస్ పార్టీతో చేరడం సంతోషం : అసదుద్దీన్ ఒవైసీ

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో బలమైన మైనారిటీ నాయకుడుగా ఉన్న మహ్మద్ మూర్తుజా అలీ మజ్లీస్ పార్టీతో చేరడం సంతోషంగా ఉందని అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కలిసి పని చేద్దాం అంటు మూర్తుజా అలీ ని అభినందించి స్వాగతం పలికారు

బీఆర్ఎస్‌కు షాక్ :

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ మైనారిటీ విభాగంలో బలమైన నాయకునిగా పేరున్న మహమ్మద్ మూర్తుజా అలీ మజ్లీస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ కు షాక్ తగిలింది. సులేమాన్ నగర్, శాస్త్రి పురం డివిజన్ లలో మహమ్మద్ మూర్తుజా అలీ కి మంచి పట్టు ఉంది . అక్కడికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వెళ్లాలంటే మూర్తుజా అలీ అందదండలు ఉండాల్సిందే. అలాంటి నాయకుడు మజ్లీస్ పార్టీలో చేరడంతో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆలోచనలో పడ్డారు.

అభ్యర్థులు ఎన్నికల నియమాలను విధిగా పాటించాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

అభ్యర్థులు చేసే ఖర్చులను జాగ్రత్తగా నమోదు చేయాలి

రాజకీయ పార్టీల నాయకుల కు ఎన్నికల నిబంధనలను వివరిస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

రాజేంద్రనగర్,ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం): ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ,వ్యయ పరిశీలకులు అధికారులకు ఆదేశించారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలపైన రాజేంద్రనగరలోని నారం గెస్ట్ హౌస్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా,వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్రా, సెంథిల్ కుమారులతో కలిసి రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ శశాంక సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ... ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు,రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అభ్యర్థలకు తెలియజేశారు.ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు.ఖర్చు చేసిన వ్యయం పైన మే నెల 3, 7, 11 తేదిలలో ఇన్స్పెక్షన్ ఉంటుందని తెలియజేశారు.ఆ సమయంలో జనరల్ అబ్సర్వర్, వ్యయ అబ్సర్వర్,ఆర్ఓ అందుబాటులో ఉంటారని తెలియజేశారు.అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలు పెట్టినా,ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు.సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందనీ తెలిపారు.ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.సివిజిల్ యాప్ సురక్షితమైనదనీ,దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదన్నారు.ఇంగ్లీష్ లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించ వచ్చని అన్నారు.చేవేళ్ళ పార్లమెంట్ నియోజక వర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రతి ఒక్కరు సి-విజిల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా మే నెల 12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని తెలిపారు.వివిధ రాజకీయ పక్షాలు,అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని సూచించారు.లేని పక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని మే నెల12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన,తప్పుదోవ పట్టించే,ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నిబంధనలు,ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలైన్ టీంల బాధ్యతలను తెలియజేశారు.కోడ్ ఉల్లంఘించకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు సహకరించాలన్నారు.అభ్యర్థులు పర్మిషన్ కోసం సువిధా పోర్టల్ ని వినియోగించుకోవాలని తెలియజేశారు.రాజకీయ ర్యాలీలు,క్యాంపెయిన్ వంటి కార్యక్రమాలకు 48 గంటలకు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు.7 నియోజక వర్గాలతో కూడిన కార్యక్రమాలకు పర్మిషన్ కోసం ఆర్ఓ పరిధిలో, అసెంబ్లి సెగ్మెంట్ వారిగా ఏఆర్ఓల వద్ద నుండే పర్మిషన్ లు తీసుకోవచ్చని తెలిపారు. జర్నల్ అబ్సర్వర్, వ్యయ అబ్సర్ వర్స్,ఆర్ఓ, ఏఆర్ఓ,నోడల్ ఆఫీసర్ అందరి ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. సెలవు దినములలో కాకుండా పని దినాలలో అందరూ అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్,ఎన్నికల నోడల్ అధికారులు,అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గగన్ పహాడ్‌లో ఇంటింటి కివెళ్లి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

మోడీ సాహసోపేత నిర్ణయాలతోనే పేదలకు మేలు

మాట తప్పడమే కాంగ్రెస్ నైజం

గగన్ పహాడ్ బస్తీలో బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం..

రాజేంద్రనగర్,ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం): గత పదేళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన అందిస్తున్నారని.. ఆయన అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని అనేక వర్గాలకు మేలు చేస్తున్నారని రాజేంద్రనగర్ సర్కిల్ బీజేపీ సీనియర్ నాయకులు జోగి రవి, శీలం తిరుపతిరెడ్డి లు అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ బస్తీలో చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి విస్తృతంగా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.మోదీని మరోసారి ప్రధాని చేసే దిశగా ఓటర్లు తీర్పునివ్వాలని అభ్యర్థించారు.ప్రతి ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసిన మోసాలు వివరిస్తూ ప్రచారం చేపట్టారు.అనంతరం జోగి రవి, శీలం తిరుపతి రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను ఎన్నికల తరువాత మాట తప్పడమే కాంగ్రెస్ నైజమని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఏనాడూ ప్రజల కోసం పని చేయలేదని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు.మూడోసారి మోదీ ప్రధానమంత్రి అవుతారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.బిజెపి ప్రభుత్వం పాలనలోనే ప్రజలకు సుభిక్ష పాలన సాధ్యమన్నారు.మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తలారి అశోక్,సూరెడ్డి వినయ్ రెడ్డి,డివిజన్ బీజెపి అధ్యక్షుడు ఆడికే జనార్ధన్,రావుల భాస్కర్,తలారి చిన్న, ఎన్.జగన్, ఎస్. వెంకటరమణ గుప్తా, వల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గం బరిలో 43 మంది అభ్యర్థులు

ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహారణ

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక వెల్లడించారు

ఈసీ మార్గదర్శకాలను అనుసరిస్తూ అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

బుద్వేల్, ఏప్రిల్29(ప్రభాత ఉదయం) : పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసింది. చేవేళ్ళ పార్లమెంట్ నియోజవర్గం అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించిన వారిలో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారని చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మొత్తం 64 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, స్క్రూటినీ సందర్భంగా 18 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. మిగతా 46 మంది అభ్యర్థులలో ముగ్గురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా, ఎన్నికల బరిలో 43 మంది అభ్యర్థులు మిగిలారని వివరించారు. సోమవారం రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. 46 మంది అభ్యర్థులలో ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల బరిలో 43 మంది పోటీలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సాధారణ పరిశీలకులు, రాజేందర్ కుమార్ కటారియా అభ్యర్థుల సమక్షంలో గుర్తులను కేటాయించడం జరిగిందన్నారు.

నామినేషన్లు ఉపసంహరించుకున్న వారు :

స్వతంత్ర అభ్యర్థి దుదేకుల మహ్మద్ ఇమామ్ హుస్సేన్, మహమ్మద్ చాంద్ పాషా , బహుజన సమాజ్ పార్టీ నుంచి పోటీ చేసిన గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ రాజేందర్ కుమార్ కటారియా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, నామినేషన్లు వేసిన అభ్యర్థులు పాల్గొన్నారు.

రంజిత్ రెడ్డిని పార్లమెంటుకు పంపుదాం

కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్

రాజేంద్రనగర్, ఏప్రిల్29(ప్రభాత ఉదయం): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీ అయిన భాజపా పార్టీని చిత్తుగా ఓడించి డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్ ప్రజలను కోరారు. సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామములో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ మేరకు ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి గెలుపు తథ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో, రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, బుద్వేల్ విలేజ్ ప్రెసిడెంట్ కోరని శ్యాం, రాజేంద్రనగర్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్, కోరని నరేందర్,కోరని పాండు, పెండ్యాల శ్రీధర్, సిహెచ్ అమర్నాథ్,మహిళ నేతలు ఉమామహేశ్వరి,గుంటి ఝాన్సీ, ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..

చైతన్య విలాస్ కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహి స్తున్న బిజెపి శ్రేణులు

చేవెళ్లలో కమల వికాసం ఖాయం

బిజెపి మహిళా మోర్చా రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి వనితా రెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చైతన్య విలాస్ కాలనీలో బిజెపి నాయకులు, నాయకురాలు ఇంటింటికి తిరుగుతూ దేశ ప్రధాని ని దేశం కోసం చేసిన పనులు, పేద ప్రజల సంక్షేమ పథకాలను వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కలుసుకొని ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమాలలో బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి మాట్లాడుతూ... కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పేరుందన్నారు. గతంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ ప్రచార కార్యక్రమాలలో బిజెపి నాయకులు మల్లేష్ చారి, రవి, మహిళా నాయకురాళ్ళు నాగమణి,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

భవాని కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కోసం ఇంటింటికి ప్రచారం

భవాని కాలనీలో కాలనీ మాజీ అధ్యక్షులు గోల్కొండ యాదయ్య తో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న డివిజన్ ఎన్నికల పార్టీ సమన్వయ సామా ఇంద్రపాల్ రెడ్డి, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతిపేట భవాని కాలనీలో కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గోల్కొండ యాదయ్య తో కలిసి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త సామా ఇంద్రపాల్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామా ఇంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు త్వరలో అందరూ. రాష్ట్రాన్ని అంది రంగాలలో ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తార న్నారు.ఈ ప్రచారకార్యక్రమంలో డైరీ డెవలప్మెంట్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , సదా లక్ష్మీ , డివిజన్ ప్రెసిడెంట్ ధనంజయ, గోల్కొండ రాజ్ కుమార్ , మజ్జిగ నరసింహ యాదవ్, గోల్కొండ యాదయ్య , మహమ్మద్ ఎజాద్, రవీందర్ ముదిరాజు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి శానిటరీ సూపర్‌వైజర్ మునీరుద్దీన్ పదవి విరమణ

మునీరుద్దీన్ కు ఘనంగా వీడ్కోలు పలికిన జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది



పదవి విరమణ చేసిన ఉద్యోగిని సన్మానిస్తున్న డిప్యూటీ కమిషనర్ రవికుమార్

రాజేంద్రనగర్,ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో శానిటరీ సూపర్‌వైజర్ మునీరుద్దీన్ గా పనిచేసి పదవీ విరమణ చేశారు. పదవి విరమణ చేసిన మునీర్ ఉద్దీన్ ని సోమవారం సర్కిల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది శానిటరీ సూపర్‌వైజర్ మునీర్ ఉద్దీన్ ని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ మాట్లాడుతూ..శానిటరీ సూపర్‌వైజర్ జిహెచ్ఎంసిలో వివిధ హోదాలలో పనిచేశారని,వారు చేసిన సేవలు మరువలేనివని తెలిపారు.అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని,వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు.పద వీవిరమణ ప్రతి అధ్యాపకుడికి తప్పనిసరని,తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగరడం ఖాయం

మణికొండ మున్సిపాలిటీ లో వాహన ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

మణికొండలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కె నరేందర్ రెడ్డి

మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కే నరేందర్ రెడ్డి

గండిపేట, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగరడం ఖాయమని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో భారీ వాహన ర్యాలీ నిర్వహిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని దేశం యావత్తు బిజెపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లిన దేశ ప్రగతి కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేసిన పనులను చూసి మరోసారి ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో గెలిచే సత్తా లేక కాంగ్రెస్, బిఆర్ఎస్ లు వలస పక్షులకు టికెట్లు ఇచ్చారని ఆరోపించారు.

చేవెళ్ల ప్రాంతపు సమస్యలపై పూర్తి అవగాహనా ఉంది

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి... శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం....అన్ని వర్గాల ప్రజల అభివృదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం. తెలంగాణ టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి...

కూకట్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం) చేవెళ్ల ప్రాంతపు సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా వాటికి పరిష్కారం చూపగలిగే మీ నాయకుడిగా ఎల్లప్పుడూ నీకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ నందు ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ సభకు ముఖ్య అతిథులుగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, తెలంగాణ టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వచ్చే నెల మే 13వ తేదీన ప్రతిఒక్కరు తమ బాధ్యతగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి అనే మాట పక్కకు పెట్టిందని, శేరిలింగంపల్లిలో కేంద్ర ప్రభుత్వంచే ముడిపడి ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మరొకసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని వారు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వం బలపరిచే విధంగా, దేశ భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని గెలిపించుకునే దిశగా మనవంతు ప్రయత్నంగా చేవెళ్ల పార్లమెంట్ ని గెలిపించి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి ప్రచారంలో పాల్గొనాలని మనవి చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్

పార్టీ పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

పాపిరెడ్డి నగర్‌లో అధ్వాన్న స్థితిలో ఉన్న కరెంటు స్తంభం

పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి చొరవతో నూతన స్తంభం ఏర్పాటు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం) పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 17 రోడ్ లో కరెంటు స్తంభం గత కొద్ది నెలలుగా వైర్ల లోడ్ ఎక్కువగా ఉండడంతో స్తంభం ప్రమాదకరంగా మారిందని గమనించిన స్థానికులు కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ కి విషయాన్ని తెలపడంతో స్పందించిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ విషయంపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ సత్యనారాయణ కి తెలియజేయడంతో వారు సంబంధిత అధికారులకు పై విషయమై చెప్పడముతో అధికారులు కొత్త ఎలక్ట్రికల్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డి దగ్గర ఎలక్ట్రికల్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసిరెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటేష్ చారి, సునీల్, శ్రీకాంత్, లత, భూలక్ష్మి ఇతరులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై నైపుణ్యంతో మంచి భవిష్యత్

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖ ఆచార్యులు బి. అశోక్ ఆంగ్లభాష పై అతిథి ఉపన్యాసం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రభాకర్ ఉదయం)ఆంగ్ల భాష పై నైపుణ్యం తో మంచి భవిష్యత్ అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖ ఆచార్యులు బి. అశోక్ అన్నారు. సోమవారం స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్ గద్వాల ఆంగ్లశాఖ ఐ క్యు ఏసి సెల్ ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసము చేశారు.ఈ ఉపన్యాసం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్లశాఖ ఆచార్యులు బి. అశోక్ బిల్డింగ్ కంపిటెన్సీ ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్ అను అంశంపై ప్రసంగించి ఆంగ్ల భాష వినియోగం, సాహిత్య ప్రభావమును గురించి తెలిపారు. పీజీ సెంటర్ ప్రిన్సిపల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఆంగ్లశాఖ అధిపతి బందరపల్లి అరవింద్ , మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ కళాశాల ఆంగ్ల శాఖ అధ్యక్షుడు కృష్ణమూర్తి, అభిజ్ఞ, ప్రేమ్ కుమార్, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ కె. మహేందర్ , పిఆర్వో డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు.

కూకట్‌పల్లి, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని 121కూకట్ పల్లి డివిజన్ లోని ప్రగతీ నగర్ లలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదేశానుసారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతీ నగర్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల విష్ణు, శ్రీరాములు వెంకటేష్, శంకర్రావు, శ్రీనివాస్ ముదిరాజ్, రఘు గౌడ్, బాలరాజు నాగేందర్, వాణి, బ్రహ్మం, త్రిమూర్తులు మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

హైదర్గూడ జనప్రియ అపార్ట్మెంట్లో బిజెపికి విశేష స్పందన

ఓటర్ల ను కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించిన బిజెపి నాయకులు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ జనప్రియ అపార్ట్మెంట్ లో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు . బిజెపి నాయకులను నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఓటర్ల నుండి విశేష స్పందన లభించింది .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎం కొమరయ్య, అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు శాబాద విజయ్ కుమార్, నాయకులు సని వెల్లి జయాఆనంద్ రెడ్డి, సాయి యాదవ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ప్రతినిధి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించండి

బీసీ లందరూ ఏకం కావాలి : మేకల వెంకటేష్.

శంషాబాద్, ఏప్రిల్ 29,(ప్రభాత ఉదయం) బడుగు బలహీన వర్గాల ప్రతినిధి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ పిలుపు నిచ్చారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బడుగు బలహీన వర్గాలకు చెందిన 93 కులాల ఐక్యత కోసం గత అనేక సంవత్సరాలుగా ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రధాన పార్టీలు రెడ్డిలకు టికెట్లు కేటాయించాలని టిఆర్ఎస్ పార్టీ మాత్రమే బీసీ ప్రతినిధిగా జ్ఞానేశ్వర్ ను వరిలో దిగిపోయిందని అన్నారు. బీసీ నాయకుడిని గెలిపించుకోవడానికి బీసీ ప్రజలందరూ ఏకమై టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని మేకల వెంకటేష్ ముదిరాజ్ కోరారు. బీసీ ఐక్యతను చాటి జ్ఞానేశ్వర్ ముదిరాజును పార్లమెంటుకు పంపాలని కోరారు. నియోజకవర్గంలో 80% ఉన్న బీసీలు ఏకతాటిపైకి వచ్చి జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నన్ను గెలిపిస్తే ఢిల్లీలో ప్రజల గొంతుకను అవుతా

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొడద్దాం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం)నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ఢిల్లీలో ప్రజల గొంతుకను అవుతానని ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గంలో పలు మండలాలో విసృత్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 6గంటలకు గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్, క్రీడాకారులతో కలిసి మార్నింగ్ వాకింగ్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. వాకర్లతో మాట్లాడి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డులోగల కూరగాయల మార్కెట్‌లో వివిధ ప్రాంతాల నుంచి కూరగాయాలు విక్రయించడానికి వచ్చిన రైతులను, ప్రజలను, వ్యాపారస్థులను, హమాలీలను అప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... అబద్దాల హామీలతో ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, డిసెంబర్ 9న రైతురుణమాపీచేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ నెల వాయిదా వేసి ఆగస్టు నెలలో రుణమాపీ చేస్తానని మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లబొల్లి మాటలు చెపుతూ ప్రచారానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలో లేనప్పుడు అబద్దాలే, అధికారంలో ఉన్నప్పుడు కూడా అబద్దాలే చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. ఆ తర్వాత పోస్టు ఆఫీస్ దగ్గర ఉన్న టీ స్టాల్ లో టీ తయారు చేసి వడపోసి, అందరుకి టీ అందించారు. అక్కడ టీ తాగడానికి వచ్చిన ఉద్యోగస్తులకు ప్రజలతో మమేకమై త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులు, చేయబోయే కార్యక్రమాలు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. తెలంగాణకు న్యాయం జరగలాంటే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ఉండాలన్నారు. తెలంగాణ ప్రజల కోసం పుట్టిన బీఆర్ఎస్ మాత్రమే ప్రజల పక్షాన పోరాడుతుందని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న నాగర్ కర్నూల్ ఎంపీ టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

మల్దకల్, గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మండలాలో జోరుగా ఎన్నికల ప్రచారం

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్దకల్, గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మండలాలో గద్వాల ఎమ్మెల్యేతోపాటు, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఆయా మండలాలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గద్వాల మండలం పరిధిలోని గోనుపాడు గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్దకల్ మండలం దాసరి పల్లి గ్రామంలో సవారమ్మ అమ్మ వారికి వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో ఎన్నికల ప్రచారానికి ప్రారంభించారు. అనంతరం వాల్మికి మహర్షి విగ్రహానికి పూలమాలలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీగా ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ధరూర్ మండల పరిధిలోని కోతుల గిద్ద గ్రామం సమీపంలో ఉపాధి హామీ కూలీలతో రైతులతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కలిసి మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మాజీ సీఎం కెసిఆర్ పాలనలో ఎలా ఉండేది ఇప్పుడు నాలుగు నెలల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏ విధంగా ఉందని స్థితిగతులను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కె.టి దొడ్డి మండలంలో ఎన్నికల ప్రచారంలో ప్రారంభించారు. ముందుగా పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గద్వాల ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్

గొర్రెల కాపరులతో పెంపకంపై సూచనలు చేస్తున్న అట్టలు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాని ప్రారంభించారు. గట్టు మండల కేంద్రంలోలో బీఆర్ ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారాన్ని ఉద్దేశించి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు ఈ పదేళ్లపాటు ఇలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు 24 గంటల కరెంటు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడం జరిగింది అనే విధంగా రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవడం జరిగింది. ప్రతి చివరి ఆయకట్టు వరకు సాగు నీరును అందించడం జరిగింది. రైతుల కోసం అహర్నిశలు శ్రమించిన ఏకైక నాయకుడు కేసీఆర్ గర్వంగా చెప్పారు.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రైతుల గురించి ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. రైతులకు పంటలు ఎండిపోతున్నాయి . సరైన నీళ్లు కరెంటు లేక ఎన్నో ఇబ్బందులను రైతులు ఎదుర్కొనే పరిస్థితి నేడు మనకు స్పష్టంగా కనిపిస్తుంది అని తెలిపారు.

ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ పి మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల నిజానికి వందరోజుల అబద్దానికి జరుగుతున్న ఈ యుద్ధంలో తెలంగాణ సంక్షేమ కోసం కృషి చేస్తున్న నాయకుడు కేసీఆర్ తో కలిసి ప్రయాణించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలో అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలకు మోసం చేసిందన్నారు. వంద రోజుల్లోనే రైతులకు డిసెంబర్ 9వ తేదీ నాడు రుణమాఫీ చేస్తానని చెప్పారు కానీ ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేదు కానీ రైతుబంధు కూడా రైతుల ఖాతాలో జమ చేయలేదు. కానీ మరి ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల ముందు కొత్తగా ఆగస్టు 15 లోపు రైతులకు 2లక్ష రుణమాఫీ చేస్తానని దేవుళ్ళ పైన ఒట్టు వేస్తూ ఏ ఊరికి వెళ్తే ఆ ఊరిలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం దేవుళ్ల పైన ఒట్టు వేస్తూ ప్రజలకు రైతులకు మరొక్కసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు స్పష్టంగా ప్రజలకు మసిపూసి మారేడు కాయలు దేవుళ్లను వాడుకుంటూ ప్రజలకు మరొక్కసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారు. ప్రజలారా ఈ విషయాన్ని రైతులు ప్రజలు ప్రతి ఒక్కరు గ్రహించాలి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే మరొక్కసారి 50 ఏళ్ల పాలన మళ్లీ పూర్వ పాలన రాబోతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కెసిఆర్ గారి నాయకత్వంలో బంగారు తెలంగాణ నిర్మాణానికి సాధ్యం కావాలంటే పార్లమెంటులో మీ గొంతు గా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ పి మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్షరాస్యత లో వెనుకబడిన గట్టులో జోగులాంబ దేవి యూనివర్సిటీని ఏర్పాటు ఆవశ్యమని అందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసివేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లో ప్రచారం నిర్వహిస్తూ నమస్కరిస్తున్న డాక్టర్ ప్రవీణ్ కుమార్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.